# బాప్తీస్మమంటే ఏమిటి? ఏ నామములో పొందాలి?

## What is meant by Baptism ? and in which Name?

"బాప్టిజో" అనే గ్రీకుపదమునకు "ముంచుట" లేక "పాతిపెట్టుట" అని అర్థము. "రెంటిడ్జో" అనగా "చిలకరించుట" అని అర్థం. మన సర్వాధికారియైన యషువ మెస్సీయ, అపోస్తలులు మరియూ బైబిలులో బాప్తీస్మములు పొందినవారు తమ పాపముల నిమిత్తమై పశ్చాత్తాపపడి మనస్సు మార్చుకొని పాపక్షమాపణ నిమిత్తము వారంతా నీళ్ళలోనికి వెళ్ళి ముంచబడి బాప్తీస్మము పొందియున్నారు. అంతేగాని పాపమంటే తెలియని పసిపాపల సమయంలో చిరకరించుకోలేదు. చిలకరింపు అనేది బాప్తీస్మము కాదు. దానికి వాక్యాదారం బైబిలునందు లేదు. చిలకరింపు మానవ కల్పితము, మిషను బోధ. అది యావె వాక్యవ్యతిరేకము. పరలోకరాజ్య వారసత్వమునకు అది చెల్లదు. అది యావె సంకల్పమును నిరాకరించే సాతానుక్రియ లూకా 7:30

| **ముంచుడు బాప్తీస్మము** | | **చిలకరింపు బాప్తీస్మము** |
|---|---|---|
| 1. మత్తయి 3:6 యొర్దాను **నదిలో** అతని చేత బాప్తీస్మము పొందుచుండిరి.<br>2. మత్తయి 3:16 యషువ బాప్తీస్మము పొందిన వెంటనే **నీళ్ళలో** నుండి ఒడ్డునకు వచ్చెను.<br>3. లూకా 3:16 నేను **నీళ్ళలో** మీకు బాప్తీస్మమిచ్చుచున్నాను.<br>4. యోహాను 3:28 ఐనోనను స్థలమున **నీళ్ళు** విస్తారముగా ఉండెను.<br>5. అ॥కార్య. 8:38,39 ఇదిగో **నీళ్ళు** .... ఇద్దరు **నీళ్ళలోనికి** దిగిరి.<br>వారు **నీళ్ళలోనుండి** వెడలి వచ్చినప్పుడు .... | | |

మన బైబిలు ఆదిమ హెబ్రీ బాషనుండి బాషాంతరం చేయబడినది. పరమతండ్రి మాట్లాడిన బాష హెబ్రీ. ఆయన హెబ్రీయుల ఎలోహీంగా పిలువబడినాడు (నిర్గమ 3:18). సౌలును దమస్కు రోడ్డులో పడగొట్టి తనతో ఆయన మాట్లాడిన బాష హెబ్రీ. హెబ్రీ బాషలోనే ఆయన తన నామమును సౌలునకు తెలియజేసినాడు (అ॥కార్య. 26:14,15) హెబ్రీ బాషలో ఆయన పేరు **యషువ మెస్సీయ.**

**అయితే ఏ నామములో బాప్తీస్మము పొందాలి.?**

తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి: మత్తయి 28:19. ఆ నామమే యషువ మెస్సీయ గనుక అపోస్తలులంతా అదే నామములో బాప్తీస్మములు ఇచ్చినారు.

పేతురు–మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తం ప్రతీవాడు యషువ మెస్సీయ నామమున బాప్తిస్మం పొందుడి, అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు (అ॥కార్య. 2:38).

ఈ నామమునే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుషులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను (అ॥కార్య. 4:12).

యషువ మెస్సీయ నామమందు వారు బాప్తీస్మము పొందవలెనని ఆజ్ఞాపించెను (అ॥కార్య. 10:48).

**పొందినవారి ఋజువులు**

| యషువ మెస్సీయ నామములో బాప్తీస్మం | తండ్రి కుమార పరిశుద్ధాత్మ నామములో బాప్తీస్మము |
|---|---|
| 1. యోహాను ఇచ్చెను...............................యోహాను 1:26<br>2. యషువ ఆయన శిష్యులు ఇచ్చెను.....యోహాను 3 :22, 4:1,2,3<br>3. 3000 మంది పొందారు..................అ॥కార్య. 2:38,41<br>4. పురుషులు/స్త్రీలు పొందారు....................అ॥కార్య. 8:12<br>5. సీమోను పొందాడు............................అ॥కార్య. 8:13<br>6. సమరయులు పొందారు..................అ॥కార్య. 8:14-16<br>7. నపుంసకుడు పొందాడు...................అ॥కార్య. 8:38,39<br>8. కొర్నేలి ఇంటివారు పొందారు.........అ॥కార్య. 10:47,48<br>9. లూదియా ఇంటివారు పొందారు......అ॥కార్య. 16:14,15<br>10. చెరసాల నాయకుని ఇంటివారు పొందారు.. అ॥కార్య. 16:30-33<br>11. కొరింథీయులు పొందారు.....................అ॥కార్య. 18:8<br>12. అపొల్లో పొందాడు..................అ॥కార్య. 18:24,26,28<br>13. యోహాను శిష్యులు పొందారు.................అ॥కార్య. 19:5<br>14. సౌలు పొందాడు...............................అ॥కార్య. 22:16<br>15. రోమీయులు పొందారు..........................రోమా 6:3<br>16. క్రిస్పు, గాయి పొందారు......................1కొరింథీ 1:15<br>17. స్తెఫను ఇంటివారు పొందారు............... 1కొరింథీ 1:16<br>18. గలతీయులు పొందారు..............................గలతీ 3:27 | |

బాప్తీస్మము పాపక్షమాపణ నిమిత్తము (అ॥కార్య. 2:38), పాపములను కడుగుకొను నిమిత్తము (అ॥కార్య22:16), బాప్తీస్మము రక్షణ నిమిత్తము (1పేతురు 3:21) మనము పొందవలసియున్నది. కావున సత్యమైన బాప్తీస్మము పొంది పరలోకరాజ్య వారసులుకండి.

**వివరములకు వ్రాయండి సంప్రదించండి :** ______________________

**A.O.T.L.E**

**మలికిపురం - 533 253**, ఫోన్ : 08862-227613, సెల్ : 9908831613